## యువ విభాగము - దివ్య దర్పణ్ గ్రూపు
## ఫిబ్రవరి, 2016 మాసమునకు పురుషార్థం పాయింట్లు

**<u>ఫిబ్రవరి మాసమునకు చార్టు :</u>**

**లక్ష్యము** – పాస్ విత్ ఆనర్‌గా అవ్వాలి

మనము ఈ ప్రపంచములో సర్వ శ్రేష్ఠ ఆత్మలము, ఎందుకంటే మనల్ని చదివించేవారు స్వయం భగవంతుడు. భగవాన్, భగవతీలుగా తయారుచేసేందుకు భగవంతుడు మనల్ని చదివిస్తున్నారు. ఈ ఈశ్వరీయ విశ్వ విద్యాలయము మొత్తము కల్పములో ఒక్కసారే స్థాపన అవుతుంది, ఇందులో ఆత్మలైన మనల్ని ఎన్నుకున్నారు. మనము భగవంతునికి అతి అల్లారు ముద్దు విద్యార్థులము, మనల్ని చదివించేందుకు వారు ప్రతిరోజూ పరంధామము నుండి వస్తారు. మనల్ని చదివించేవారు ఎంత ఉన్నతులంటే, మన చదువు ఎంత శ్రేష్ఠమైనదంటే భగవంతుని శ్రీమతమే మన చదువు. ఇటువంటి భాగ్యము ఎప్పుడూ లభించలేదు మరియు కల్పములో మరెప్పుడూ లభించేది కూడా కాదు. ఒకవేళ ఫెయిల్ అయినట్లయితే కల్ప కల్పాంతరముల కొరకు ఫెయిల్ అయిపోతారు. ఫీల్ అవ్వటము అనగా ఫెయిల్ అవ్వటము అన్నదానిని ఎప్పుడూ మర్చిపోకూడదు.

రండి, మనము ఎటువంటి అభ్యాసము చెయ్యాలంటే నాలుగు సబ్జెక్టలలో పాస్ విత్ ఆనర్‌లుగా అయ్యి పరమ శిక్షకుని పేరును ప్రసిద్ధము చెయ్యాలి.

**<u>విధి:</u>**

| వారము | దివ్య దర్పణ్ యొక్క పురుషార్థము |
|---|---|
| మొదటి | జ్ఞాన స్వరూప ఆత్మ |
| రెండవ | యోగ స్వరూప ఆత్మ |
| మూడవ | దైవీ గుణాల ధారణామూర్తి |
| నాల్గవ | ఈశ్వరీయ సేవాధారి |

ప్రతి వారానికి ఏ లక్ష్యమైతే ఇవ్వబడిందో దానిని నడుస్తూ తిరుగుతూ, పనులు చేస్తూ అభ్యాసము/చింతన చెయ్యాలి. దాని గురించి కనీసం 10 లైన్లు వ్రాయాలి. పాస్ విత్ ఆనర్‌లుగా మేము ఎంత శాతములో ఉన్నాము అని ప్రతిరోజూ రాత్రి పరిశీలించుకోవాలి.

❖ **ప్రత్యేక యాక్టివిటీ:** నెలలోని మొదటి ఆదివారం యువతీయువకులకు మరియు దివ్యదర్పణ్ చార్టును నింపే సోదరీసోదరులకు వర్క్‌షాపును పెట్టండి. వారిని గ్రూపులుగా చేసి ఈ క్రింది ప్రశ్నలను చింతన కోసం ఇవ్వండి:

1. జ్ఞాన స్వరూప ఆత్మ అనగా ఏమిటి?
2. యోగ స్వరూప ఆత్మ అనగా ఏమిటి?
3. దైవీ గుణాల ధారణామూర్తి అనగా ఏమిటి?
4. ఈశ్వరీయ సేవాధారి అనగా ఏమిటి?

❖ ఫ్రేమ్‌బుక్‌లో పైన నాలుగు వరుసలలో ఈ క్రింద ఇచ్చిన పాయింట్లను వ్రాసుకుని వాటి పరిణామమును ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు వ్రాయండి:

| | |
|---|---|
| 1. గుడ్‌మార్నింగ్ - 3.30 | 2. అమృతవేళ - 3.30 నుండి 4.45వరకు, బాబా గదిలో |
| 3. వ్యాయామం/ఉదయపు నడక - చేసాను | 4. ట్రాఫిక్ కంట్రోల్ - 5 |
| 5. మురళి క్లాసు - క్లాసులో విన్నాను | 6. అవ్యక్త మురళి చదివానా - చదివాను |
| 7. స్వమాన స్మృతి - చాలా బాగుంది | 8. సాయం సంధ్యా యోగము - చేసాను |
| 9. పాస్ విత్ ఆనర్ - 60% | 10. గుడ్ నైట్ - రా॥ 9.30 |

❖ ఈ మాసము మనం విశేషంగా క్రింద ఇచ్చిన రెండు మర్యాదల కంకణాన్ని ధరిద్దాము:

1. ఎప్పుడూ సమయాన్ని వ్యర్థంగా గడపము.
2. చెడు వినము, చెడు చూడము, చెడు మాట్లాడము, చెడు చెయ్యము మరియు చెడు ఆలోచించము.

- **అభ్యాసము:** ప్రతి గంట స్వయమును పాస్ విత్ ఆనర్ రూపములో చూసుకోవాలి.
- దివ్య దర్పణ్‌లోని విశేష అభ్యాసంతో పాటు ఫ్రేమ్ బుక్‌లో ఈనాటి మురళి తర్వాత కనీసం 21 సార్లు ఈనాటి స్వమానాన్ని వ్రాయాలి లేక దాని గురించి చింతన చేసి 10 పాయింట్లు వ్రాయాలి, దానికి సంబంధించి ఏదైనా అనుభవం ఉంటే దానిని తప్పక వ్రాయాలి.

| వారము | స్వమానము |
|---|---|
| మొదటి | నేను మాస్టర్ జ్ఞాన సూర్య ఆత్మను |
| రెండవ | నేను మాస్టర్ సర్వశక్తివాన్ ఆత్మను |
| మూడవ | నేను ఉదాహరణమూర్త ఆత్మను |
| నాల్గవ | నేను ఈశ్వరీయ సేవధారీ ఆత్మను |

❖ ప్రతి మాసములోని ప్రథమ వారంలో ఈ క్రింద ఇచ్చిన పోస్ట్‌కార్డును వ్రాసి మహాదేవనగర్, యువ విభాగ కార్యాలయానికి పంపగలరు. ఒకవేళ మీరు మర్యాదా పురుషోత్తమ గ్రూపులో చేరదల్చుకుంటే పోస్ట్‌కార్డుపై తప్పక వ్రాసి పంపండి :-

పేరు:__________ సెంటరు పేరు:__________ DiDarNo:________

| | |
|---|---|
| గుడ్ మార్నింగ్ - 90% | అమృతవేళ-75% |
| వ్యాయామము/ఉదయపు నడక - 80% | ట్రాఫిక్ కంట్రోల్ - 90% |
| మురళి క్లాసు - 90% | సాయం సంధ్యా యోగము - 80% |
| స్వమాన స్మృతి - 75% | అవ్యక్త మురళి చదివానా - 80% |
| పాస్ విత్ ఆనర్ - 60% | గుడ్ నైట్ - 95% |

చార్టు - OK లేక ~~OK~~      __________ టీచరు సంతకం

నేను మర్యాద పురుషోత్తమ గ్రూపులో చేరదల్చుకున్నాను.